గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎస్. రవి కుమార్

సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య.69/2016

తీర్పు:

VII అదనపు జిల్లా జడ్జి, మహబూబ్ నగర్ వారు, ఐ.ఏ.సంఖ్య.701/2015లోని ఓ.ఎస్.సంఖ్య.62/2015లో జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా ఈ అప్పీలు దాఖలు చేయబడెను.

**2.** దీనిలోని అప్పీలుదార్లు ఓ.ఎస్.సంఖ్య.62/2015లో వాదులుగా ఉన్నారు. వారు ఆ సూట్ లో ఐ.ఏ.సంఖ్య.701/2015ను దాఖలు చేసి, తాత్కాలిక ఇన్ జంక్షన్ ఉత్తర్వుల ద్వారా ప్రతివాదులు 5,6 మరియు 16లను వారిని మరికల్ గ్రామము, ధన్ వాడ మండలములో సర్వే నెం.368/ఏఏలో ఎలాంటి కట్టడములు నిర్మించకుండా నిరోధించవలెనని కోరెను. అట్టి సర్వే. నెంబరు. సూట్ లోని "బి" షెడ్యూల్ లోని భాగము. సూట్ షెడ్యూల్ ఆస్తుల విభజన కొరకు సూట్ దాఖలు చేసిరి. మరియు సూట్ పెండింగులో ఉన్నదనియూ, శాశ్వత ఇన్ జంక్షన్ ఉత్తర్వుల ద్వారా సూట్ షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతము చేయకుండా ప్రతివాదులను నిరోధించేవలనని మనవి చేసెను. ప్రతివాదులు 5,6 మరియు 16 అనువారలు పిటిషన్ ను ఎదుర్కొనిరి. కానీ, తరువాత ప్రతివాది నెం.6 పై వేసిన క్లెయిమ్ ను వాదులు వెనుకకు తీసుకొనిరి. 5 వ మరియు 16 వ ప్రతివాదులు ఇన్ జంక్షన్ పిటిషన్ ను ఎదురించుచూ, ఈ విధముగా వాదించిరి.

వాదులు వాస్తవ సంగతులు దాచి పెట్టి కోర్టుకు వచ్చిరనియూ, 16వ ప్రతి వాది, సర్వే నెం.368/ఎఎ లో గల మొత్తము విస్తీర్ణము గల 2-05 గుంటలలోని, 0-30 గుంటల భూమికి సంపూర్ణమైన యజమాని అనియూ, బహుమతి దస్తావేజు రద్దు కొరకు, దాఖలు చేసిన సూట్ లో డిక్రీ జారీ అయినదనియూ, తుది దశకు చేరుకున్నదనియూ, వాదులకు సూట్ లోని ఆస్తుల పై ప్రాధమికముగా హక్కు లేదనియూ వాదించిరి.

**3.** ప్రాధమిక మెటిరియల్ ను పరిశీలించి, ఇరు పక్షాల వారి వాదో పవాదములు వినిన తర్వాత ట్రయల్ కోర్టు వారు, వాదులు తాత్కాలిక ఇన్ జంక్షన్ ఉపశమునకు అర్హులు కారని తిర్మానించెను. ప్రతివాదులు కేసులోని ప్రొసీడింగ్స్ లో కక్షిదారులు. కాబట్టి వారు సూట్ లో జారీ చేయబడు డిక్రీ కి బద్ధులై ఉండవలెనని తీర్మానించెను.

మధ్యంతర ఇన్ జంక్షన్ పిటిషన్ ను కొట్టి వేసినందున, వ్యధతో వాదులు ప్రస్తుత మిస్లేనియస్ అప్పీలును దాఖలు చేసిరి.

**4.** ఇరువైపుల వాదనలు విన్నాము.

**5.** కక్షిదారులు ఇంతకు ముందు దాఖలు చేసిన సూట్స్ సంఖ్యలు ఓ.ఎస్.నెం.25/2012 మరియు ఓ.ఎస్.నెం.15/2002 ముగించబడి, అట్టి రెండు సూట్లు వాదులు-అప్పీలుదార్లకు ప్రతికూలముగా తీర్మానించబడేనని చెప్పవలెను.నిషేధ పిటిషన్ లోని విషయమేదనగా, ప్రతివాది సంఖ్య;16 ఎ.0.30 గుంటల భూమిని 7 వ ప్రతివాది రిజిస్టర్డ్ బహుమతి దస్తావేజు ద్వారా తన హక్కుగా కోరుచున్నాడు. అట్టి బహుమతి దస్తావేజును సవాలు చేస్తూ దాఖలు చేసిన సూట్ లో కూడా వాదులకు వ్యతిరేకముగా జరిగినది.ట్రయల్ కోర్టు వారు మొత్తము మెటీరియల్ ను ఓ.ఎస్.నెం.25/2012

మరియు ఓ.ఎస్.నెం.15/2002 లోని ఉత్తర్వులు, డిక్రీలతో సహా పరిశీలించి చూసిచూడగానే కేసు వాదులకు అనుకులముగా లేదనియు, మరియు సమతుల్యత కూడా లేదనియు అభిప్రాయపడిరి.ట్రయల్ కోర్ట్ అటువంటి ఫలితాలను రికార్డ్ చేస్తూ, వాదులు తాత్కాలిక నిషేధ ఉపశమనం పొందుటకు అర్హులు కారని తీర్మానిస్తూ, ప్రతివాదులు దావాలో కక్షిదారులు కాబట్టి, ఏదైనా డిక్రీ జారీ చేయబడితే, దానికి వారు కట్టుబడి ఉండాలనియు, మరియు నిషేధ ఉపశమనం న్యాయమైనందున, కక్షిదారులకు ఎవరైతే మొదటిగా కనిపించే మెటీరియల్ ను కోర్టు ముందు ప్రవేశపెట్టకుండా ఉన్నవారికి, అట్టి ఉపశమనం ఇవ్వబడదని గమనించిరి.

**6.** కేసులోని యోగ్యతలు, లోపాల జోలికి పోకుండా, ఇరువైపుల కక్షిదారులు యొక్క విన్నపములు పరిగణించి, ట్రయల్ కోర్టు వారు, విచారణను వేగవంతము చేసి, న్యాయము జరిగించవలెనని ఆదేశించుటయే నా అభిప్రాయము.ఈ కారణములను బట్టి సివిల్ మిస్లేనియస్ అప్పీలును కొట్టివేస్తూ, ట్రయల్ కోర్టు వారు, సూట్ లోని విచారణను కొనసాగించి, ఐ.ఎ.సంఖ్య.701/2015లో రికార్డు చేసిన పరిశీలనలకు మరియు ఈ అప్పీలులోని పరిశీలనలకు ప్రభావితం కాకుండా, సూట్ ను నిర్ణాయించాలని ట్రయల్ కోర్టు వారిని ఆదేశించడమైనది.

**7.** ఈ కారణాల వల్ల, అప్పీలు కొట్టివేయబడును.

**8.** పెండింగులో ఉన్న పిటిషన్లు ఏవైనా ఉన్నట్లయితే అవి ముగించబడెను. ఖర్చులు లేవు.

__________________

న్యాయమూర్తి ఎస్.రవి కుమార్

18 ఫిబ్రవరి, 2016